వైసీపీలో షర్మిల అలజడి



- పీసీసీ చీఫ్‌గా నియామకంతో ఉలికిపాటు
- వైసీపీ ఓట్లకు గండి పడుతుందన్న భయం
- షర్మిలకు టచ్‌లోకి ఇప్పటికే పలువురు వైసీపీ నేతలు
- సొంత గడ్డపై పట్టు కోసం షర్మిల యత్నం
- భారీ జన సమీకరణకు ప్లాన్
- కడప పార్లమెంటు లేదా పులివెందుల అసెంబ్లీ నుంచి పోటీ
- వైఎస్ కుటుంబ సభ్యుల ముఖ్యుల మద్దతు షర్మిలకే

(కడప-ఆంధ్రజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముద్దుల తనయ, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోదరి వైఎస్ షర్మిల కారణంగా వైసీపీలో అలజడి రేగుతోంది. తనకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ఆస్తుల పంపిణీ కొలిక్కి రాకపోవడంతో అసంతృప్తికి గురైన షర్మిల.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడామెను పీసీసీ చీఫ్‌గా నియమించడంతో వైసీపీ ఒక్కసారిగా ఉలికిపాటుకు గురైంది. జగన్ నాలుగున్నరేళ్ల పాలనపై జనంలో తీవ్ర వ్యతిరేకత ఉందంటారు. ఈసారి చంద్రబాబు సీఎం అనే చర్చ పట్టణాల నుంచి పల్లెల వరకూ జరుగుతోంది. ఈ నేపథ్యంలో పుండు మీద కారం చల్లినట్లుగా ఏకంగా పీసీసీ చీఫ్‌గానే దివంగత సీఎం వైఎస్ తనయ బాధ్యతలు చేపట్టడం వైసీపీ నేతలను కలవరపాటుకు గురిచేస్తోంది. కాంగ్రెస్ పుంజుకుంటే సంప్రదాయ ఓట్లన్నీ తిరిగి ఆ పార్టీకే వెళతాయి. ఇది వైసీపీకి తీవ్ర నష్టం. షర్మిల రాకతో కాంగ్రెస్ పుంజుకుంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీంతో వైసీపీ ఓట్లకు గండి పడతాయని ఆందోళనలో జగన్ అండ్ కో ఉందని చెబుతారు.

రివర్స్ తిరిగిన బాణం

అక్రమాస్తుల కేసులో జగన్ జైలుపాలైతే షర్మిల ఇడుపుల పాయ నుంచి పాదయాత్ర చేసి పార్టీని కాపాడారు. తాను జగనన్న వదిలిన బాణంగా చెప్పుకుంటూ పాదయాత్ర చేపట్టారు. అయితే జగన్ సీఎం అయిన తరువాత షర్మిల కుటుంబాన్ని పూర్తిగా దూరం పెట్టారు. ఇటీవల తల్లి విజయలక్ష్మి కూడా జగన్‌తో అంటీముట్టనట్లు ఉంటూ హైదరాబాదులో కుమార్తె షర్మిల వద్దనే ఉంటున్నారు. జగన్ తన తల్లిని, చెల్లిని దూరం పెట్టారనే ప్రచారం జనాల్లోకి బాగా వెళ్లింది. ఇక జగన్ చిన్నాన్న, మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కూడా వైఎస్ కుటుంబంలో వివాదాలకు దారి తీసిందంటారు. వైఎస్ కాంపౌండులోనే వివేకా హత్యకు కుట్ర జరిగిందని సీబీఐ తేల్చడం కలకలం రేగింది. బాబాయి హత్యను షర్మిల తీవ్రంగా ఖండించారు. సీబీఐకి స్టేట్‌మెంటు కూడా ఇచ్చారు. సీబీఐ విచారణతో వైఎస్ కుటుంబం రెండుగా విడిపోయిందంటారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు పాదయాత్ర చేసి పార్టీని నిలబెడితే, అధికారంలోకి వచ్చిన తరువాత తనను రాజకీయంగా దూరం చేయడం, ఇతర ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి విభేదాలు రావడంతో షర్మిలకు - జగన్‌కు బాగా గ్యాప్ పెరిగిందంటారు. ఈ నేపథ్యంలో రాజశేఖర్‌రెడ్డికి రాజకీయ జీవితం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు షర్మిల తీసుకోవడం సంచలనం రేపింది.

కడప లేక పులివెందుల నుంచి పోటీ

కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం వ్యూహం ప్రకారం ముందుకు పోతోందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగానే షర్మిలకు పార్టీ పగ్గాలు ఇచ్చారు. రాజశేఖర్‌రెడ్డి కూతురుగా షర్మిలకు క్రేజ్ ఉంది. వచ్చే ఎన్నికల్లో కడప పార్లమెంటు లేదా పులివెందుల అసెంబ్లీ నుంచి పోటీ చేసే అవకాశం ఉందంటున్నారు. ఇదే జరిగితే జగన్ పార్టీకి పెద్ద నష్టం ఏర్పడుతుందని అంటున్నారు. ఇక హత్యకు గురైన వైఎస్ వివేకా కుమార్తె సునీత, ఇతర కుటుంబసభ్యులంతా షర్మిల వెంట నడిచే అవకాశం ఉందంటున్నారు. రాజశేఖర్ రెడ్డి ముద్దుల తనయగా షర్మిలకు పేరుంది. జిల్లా వైసీపీలో కూడా రాజశేఖర్‌రెడ్డి సన్నిహితుల్లో షర్మిల పట్ల అభిమానం ఉంది. ఇప్పటికే కొందరు వైసీపీ నేతలు షర్మిలకు టచ్‌లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. వైసీపీ టికెట్ రానివారు కొందరు కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందనే టాక్ ఉంది. ఇక వైసీపీలో ద్వితీయ శ్రేణి నేతలు, కొందరు ముఖ్యనేతలు జగన్‌పై అసంతృప్తితో ఉన్నారు. టీడీపీలోకి వెళ్లలేని వారు షర్మిల వెంట నడిచే అవకాశం ఉందని అంటున్నారు.

వైసీపీ ఓట్లకు గండి

కాంగ్రెస్ పార్టీకి క్రిస్టియన్, మైనార్టీ ఓట్లు సంప్రదాయంగా ఉండేవి. అయితే వైసీపీ స్థాపించిన తరువాత ఆ ఓట్లలో చాలా వరకు ఇటు వచ్చాయి. జగన్ బావ బ్రదర్ అనిల్‌కుమార్ క్రైస్తవ మత ప్రచారకుడు. గత ఎన్నికల్లో బామ్మర్ది కోసం క్రైస్తవులందరినీ ఏకం చేశారని చెబుతారు. కడపలో కూడా పలు కార్యక్రమాలకు వచ్చారు. అయితే ఈ సారి కాంగ్రెస్‌లో ఉండడంతో ఆ ఓట్లు ఇటు తిరిగితే జగన్ పార్టీకి పెద్ద డ్యామేజ్ జరుగుతుందని అంటారు. ఉమ్మడి జిల్లాలో వైఎస్ కూతురుగా షర్మిలకు మంచి క్రేజ్ ఉంది. ఇక సొంత జిల్లాలోనే తన సత్తా చాటాలని షర్మిల కూడా ఉవ్విళ్లూరుతున్నారని, కాంగ్రెస్‌కు పూర్వవైభవం కోసం ప్రయత్నాలు చేస్తారని పలువురు పేర్కొంటున్నారు.

సత్తా చాటాలని

పీసీసీ చీఫ్‌గా ప్రకటించడంతో వైఎస్ షర్మిల ఇడుపులపాయలో తండ్రి వైఎస్‌కు నివాళులర్పించిన తరువాత పార్టీ పగ్గాలు చేపడతారని అంటున్నారు. ఈ సందర్భంగా సొంత గడ్డలో భారీ జన సమీకరణ చేసి స్వాగత ఏర్పాట్లు అదిరేలా ఉండాలని కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. షర్మిల ఇప్పటిదాకా క్రిస్మస్, వైఎస్ వర్ధంతి, జయంతి వేడుకలకు, తెలంగాణలో తన పార్టీ ఆవిర్భావం అప్పుడు, ఇతర సమయాల్లో ప్రత్యేక ఫ్లైట్‌లో కడపకు వచ్చినా ఇక్కడ నుంచి పులివెందులకు సామాన్యంగా వెళ్లేవారు. అయితే ఈసారి భారీ కాన్వాయ్‌తో వెళ్లే ప్లాన్‌లో ఉన్నట్లు చెబుతారు. కడప గడ్డ నుంచి ఆమె ఏం మాట్లాడుతారో అన్న చర్చ కూడా జిల్లావాసుల్లో ఉంది. జిల్లాలో మైనార్టీల ఓట్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. తిరిగి ఆ ఓట్లను కొల్లగొట్టడంతో పాటు సొంత సామాజిక వర్గానికి చెందిన ఓట్లపై కన్నేసి చీలిస్తే జగన్ పార్టీ ఓట్లకు గండి పడుతుంది. సొంత చెల్లి నుంచే జగన్ పార్టీకి తిప్పలు ఎదురు కావడంపై చర్చ సాగుతోంది.

జనరంజకం సురభి నాటకం

- కుగ్రామం నుంచి దేశ నలుమూలలకు
- సొంతగడ్డపై వారం రోజులు నాటకాల ప్రదర్శన



సురభి నాటక నిర్వాహకులు ఆర్.వేణుగోపాలరావు

పులివెందుల, జనవరి 17: నాటక కళకు పెట్టింది పేరు సురభి. తెలుగునాట నాటకాలకు ఆదరణ తగ్గినా సురభి కళాకారులు మాత్రం తరతరాలుగా ఆ రంగాన్నే నమ్ముకుని కళామతల్లి సేవలో తరిస్తున్నారు. తోలుబొమ్మలాటతో ప్రారంభమైన వీరి ప్రస్థానం ఎన్నో మైలురాళ్లు అధిరోహిస్తూ దేశ ప్రజల మన్ననలు పొందారు.

సురభి నాటక కళాకారులు జిల్లాలోని చక్రాయపేట మండలం సురభి గ్రామంలో పుట్టారు. 1885లో సురభి గ్రామంలో కీచకవధ నాటక ప్రదర్శనతో వీరు నాటక సమాజానికి పరిచయం అయ్యారు. గోవిందరావు, చిన్నరామయ్య ఈ ప్రదర్శనతో సురభి నాటకాలకు బీజం వేశారు. నాటి నుంచి నేటి వరకు.. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా సురభి వారసులు లెక్కలేనన్ని ప్రదర్శనలు ఇచ్చారు. ప్రస్తుతం ఈ ప్రదర్శనలు వినాయక కళామండలి పేరుతో సాగుతున్నాయి. మారుతున్న సాంకేతికను అందిపుచ్చుకుంటూ వీరు నాటక ప్రదర్శనను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారు. సినిమాలకు తీసిపోని విధంగా నాటకాలు ప్రదర్శించడం ద్వారా ఆహూతులను మంత్రముగ్ధులను చేయడం వీరి ప్రత్యేకత. సంక్రాంతి సందర్భంగా పులివెందులలో పాడా ఆధ్వర్యంలో సురభి నాటకాల ప్రదర్శన వారం రోజులపాటు ఏర్పాటు చేశారు. ఈ నెల 13వ తేదీ నుంచి రోజుకో నాటకం ప్రదర్శిస్తున్నారు. ఈ నాటకోత్సవాలు గురువారంతో ముగియనున్నాయి.

ఈ సందర్భంగా వినాయక కళామండలి నిర్వాహకులు ఆర్. వేణుగోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాల్లో ప్రదర్శనలు చేశామని, ఇప్పుడు పుట్టిన గడ్డపై ప్రదర్శనలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృత్తిరీత్యా ఎక్కడకు వెళ్లినా సంక్రాంతి పండుగకు పుట్టింటికొచ్చినట్లు ఈ సురభి ప్రదర్శన పుట్టింటికి వచ్చిందని ఆనందాన్ని వెలిబుచ్చారు. ఇక్కడ ప్రదర్శనల అనంతరం అయోధ్యలో రామమందిరం ప్రారంభం సందర్భంగా తమ నాటకాల ప్రదర్శనకు ఆహ్వానం అందిందని అన్నారు.

ఆద్యంతం ఆకట్టుకున్న బాలనాగమ్మ నాటకం

సురభి వారి బాలనాగమ్మ నాటకం ఆద్యంతం ప్రేక్షకులను కట్టిపడేసింది. సంక్రాంతి సంబరాలలో భాగంగా పట్టణంలోని గరండాల్ రివర్ ఫ్రంట్‌లో సురభి వారి నాటకాలను ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ప్రదర్శించిన బాలనాగమ్మ నాటకం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఆ నాటకోత్సవ ప్రాంగణం జనంతో కిక్కిరిసింది. సినిమాలను తలపించే విధంగా ప్రదర్శనలు ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అన్నారు.



బాలనాగమ్మ నాటకంలో ఓ దృశ్యం

షర్మిల చేరిక అదనపు బలం : తులసిరెడ్డి

వేంపల్లె, జనవరి 17: వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో కాంగ్రెస్‌లో చేరడం పార్టీకి అదనపు బలం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో సానుకూల వాతావరణం ఉందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. మొన్న కర్ణాటక, నిన్న తెలంగాణలో అధికారంలోకి వచ్చినట్లే రేపటి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.3లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ, రూ.500కే వంటగ్యాస్ సిలిండరు సరఫరా, నిరుపేద కుటుంబాలకు నెలకు రూ.6వేలు ఆర్థిక సాయం, ప్రత్యేక హోదా, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, విభజనచట్టంలోని అంశాలు అమలు చేస్తుందన్నారు.

చంద్రబాబు సభకు భారీ ఏర్పాట్లు



కమలాపురంలోని సీఎస్ఐ గ్రౌండ్‌లో సభాస్థలాన్ని పరిశీలిస్తున్న పుత్తా నరసింహారెడ్డి తదితరులు

కమలాపురం (కడప ఎన్టీఆర్ సర్కిల్), జనవరి 17: టీడీపీ ఆధ్వర్యంలో 19వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి కమలాపురంలో రా.. కదలిరా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కమలాపురంలోని సీఎస్ఐ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు హాజరు కానుండటంతో ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఇప్పటికే మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఏరాసు ప్రతాపరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కడప పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, పలువురు జిల్లా ప్రముఖ నేతలు సమావేశాన్ని నిర్వహించి సభ వేదిక స్థలాన్ని పరిశీలించారు. ఏర్పాట్లు చకాచకా పూర్తిచేసేందుకు టీడీపీ కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డితో పాటు మల్లేల లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, నేతలు సీఎం సురేశ్‌నాయుడు, ముక్తియార్ తదితరులు బుధవారం వేదిక పనులను, సభాప్రాంగణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యకర్తలు కూర్చునేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లక్షకు పైగా టీడీపీ కార్యకర్తలు అభిమానులు రావచ్చని అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటికే నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి నేతలకు పుత్తా దిశానిర్దేశం చేశారు. తదనుగుణంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు రా..కదలిరా కార్యక్రమానికి హాజరయ్యేందుకు సిద్ధమవుతున్నారు. వీరితోపాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి కూడా కార్యకర్తలు చంద్రబాబు సభకు హాజరయ్యే అవకాశాలున్నాయి.

భార్యపై అనుమానంతో కొడవలితో దాడి

- పరిస్థితి విషమం



భార్య హేమలతపై కొడవలితో దాడి చేస్తున్న భర్త నగేష్

మదనపల్లె టౌన్, జనవరి 17: భార్యపై అనుమానంతో ఓ భర్త అందరూ చూస్తుండగానే కొడవలితో భార్యను కిరాతకంగా నరికాడు. వివరాలిలా ఉన్నాయి.. మదనపల్లె మండలం కొత్తఇండ్లుకు చెందిన హేమలతకు చౌడేపల్లెకు చెందిన నగేశ్‌తో మూడేళ్ల క్రితం వివాహమైంది. హేమలత స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను వేధించేవాడు. ఈ క్రమంలో బుధవారం హేమలత పనిచేస్తున్న ప్రైవేటు ఆస్పత్రి వద్దకు వచ్చిన భర్త నగేశ్ ఆమెతో గొడవ పడ్డాడు. అంతే కాకుండా వెంట తెచ్చుకున్న కొడవలితో భార్య మెడపై కిరాతంగా నరికాడు. అక్కడే ఉన్న స్థానికులు ఈ ఘటనను వీడియో తీయడంతో నిందితుడు పారిపోయాడు. విషయం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా బాధితురాలు అపస్మారక స్థితిలో ఉండటంతో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

వైసీపీని సాగనంపేందుకే రా..కదలిరా

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లేల లింగారెడ్డి



మాట్లాడుతున్న మల్లేల లింగారెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 17: రాష్ట్రంలో అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకే టీడీపీ అధినేత చంద్రబాబు రా..కదలిరా కార్యక్రమాన్ని చేపట్టారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లేల లింగారెడి అన్నారు. బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణతో పాటు ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే దశల వారీగా మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పిన జగన్ మద్యాన్ని ఏరులై పారిస్తూ మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండి పడ్డారు. జగన్ రాష్ట్రంపై రూ.13లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. అప్పు చేసి అభివృద్ధి పనులు ఏం చేశారని ప్రశ్నించారు. చేసిన అప్పు ఎలా తీరుస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు గాలేరు, నగరి ప్రాజెక్టుకు రూ.2500 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. పులివెందులకు నీళ్లు ఇచ్చిన ప్రభుత్వం తమదే అన్నారు. ఈ ప్రభుత్వం నీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పేరుకే సంక్షేమ పథకాలని, పన్నులపై పన్నులు వేసి పేద, మధ్యతర గతి ప్రజల నడ్డి విరిచిన ప్రభుత్వం వైసీపీ అని విరుచుకుపడ్డారు.

ఈనెల 19న కమలాపురంలో చంద్రబాబు నిర్వహించే రా కదలిరా బహిరంగసభను జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, సుధాకర్‌యాదవ్, కాసిం, రామాంజి తదితరులు పాల్గొన్నారు.


వైసీపీ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యం

- రా..కదలిరా బహిరంగసభను జయప్రదం చేయండి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 17: ముఖ్యమంత్రిగా జగన్ అధికారంలోకి వచ్చి పాలనారాహిత్యంతో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అభివృద్ధిని శిలాఫలకాలకే పరిమితం చేశారని తెలిపారు. బుధవారం ద్వారకానగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ చేసిన అభివృద్ధి జిల్లా పర్యటనల్లో ఆయన వేసిన శిలాఫలకాలకే పరిమితమైందన్నారు. ఉక్కుపరిశ్రమకు ఆర్భాటంగా రెండుసార్లు శంకుస్థాపనలు చేసి నిరుద్యోగులను మోసం చేశారని చెప్పారు. డబ్బు, మద్యం, మట్టి మాఫియా కార్యకలాపాలే పాలన సాగించిన ఘనత జగన్‌ది అని నిప్పులు చెరిగారు. చంద్రబాబును సీఎం చేసుకునేందుకు ప్రజలు ఎన్నికల కోసం వేచి ఉన్నారని, జిల్లాలో అన్ని స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. రేపు కమలాపురంలో టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వహిస్తున్న రా.. కదలిరా బహిరంగసభను జయప్రదం చేయాలని, పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రెడ్డప్పగారి మాధవీరెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనతో నిర్వీర్యమైన రాష్ట్ర పరిస్థితిని ప్రజలకు వివరించేందుకే రా..కదలిరా అంటూ చంద్రబాబు పిలుపునిచ్చినట్లు ఆమె తెలిపారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, పత్తిపాటి కుసుమకుమారి, శంకర్‌రెడ్డి, సుధాకర్‌యాదవ్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



365 రోజులైనా సమ్మె కొనసాగిస్తాం

- తేల్చి చెప్పిన అంగన్వాడీలు

కడప, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించకపోతే 37 రోజులు మాత్రమే కాదు.. 365 రోజులైనా సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారంతో 37వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా కడపలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రెస్‌క్లబ్ నుంచి ర్యాలీగా వెళ్లి అర్బన్ సీడీపీఓ, రూరల్‌లో బీపీసీకి సంజాయిషీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిదేవి మాట్లాడుతూ.. ప్రభుత్వం నోటీసులోని 11వ పాయింట్ ప్రకారం తాము యూ నియన్ ద్వారా నోటీసు ఇచ్చి చట్టప్రకారమే సమ్మెలో పాల్గొన్నామన్నారు. తమ సమస్యలు ప్రభుత్వం తక్షణం పరిష్కరిస్తే సమ్మెను వెంటనే విరమిస్తామని అంత వరకూ సమ్మె ఆపే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. పోరు మామిళ్లలో అంగన్వాడీలు సీడీపీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నోటీసులకు సంజాయిషీ పత్రాలు ఇచ్చారు. ప్రొద్దుటూరు శివాలయం సర్కిల్లో అంగన్వాడీ కార్యకర్తలు వంటా వార్పుతో నిరసన తెలిపారు. బద్వేలు లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటీసులకు సంజాయి షీ తీసుకోవాలంటూ సీడీపీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసన చేపట్టారు. చాపాడు తహసీల్దారు కార్యాలయం ఎదురుగా అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. మైదుకూరులో కళ్లు, చెవులు, నోరు మూసుకుని వినూత్న నిరసన చేపట్టారు. జీతాలు పెంచిన వెంటనే డ్యూటీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నామని ముద్దనూరు ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ముంతాజ్‌బేగంకు ప్రాజెక్టు పరిధిలోని ముద్దనూరు, ఎర్రగుంట్ల, కొండాపురం అంగన్వాడీలు సంజాయిషీ పత్రం అందజేశారు. జమ్మలమడుగులో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.



ప్రొద్దుటూరులో అంగన్వాడీలు వంటావార్పుతో నిరసన తెలుపుతున్న దృశ్యం



నోటీసుకు సంజాయిషీ తీసుకోవాలంటూ బద్వేలు సీడీపీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు



బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులతో కిటకిటలాడుతున్న కడప ఆర్టీసీ బస్టాండు

ప్రయాణికులతో బస్టాండ్ కిటకిట

కడప (మారుతీనగర్) జనవరి 17: సంక్రాంతి పండుగకు వివిధ ప్రాంతాల నుంచి జిల్లాకు చేరుకున్న వారు తిరిగి తాము పనిచేస్తున్న ప్రాంతాలకు వెళుతున్న దృష్ట్యా కడప ఆర్టీసీ బస్టాండు బుధవారం ప్రయాణికులతో బుధవారం క్రిక్కిరిసింది. ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, చెన్నై తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు పెద్ద ఎత్తున రావడంతో బస్టాండు ఆవరణ కిటకిటలాడింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ కడప డిపో అధికారులు బస్సుల సంఖ్యను మరింతగా పెంచినప్పటికీ.. ప్రతి బస్సూ జనంతో కిటకిటలాడింది. గురువారం కూడా రద్దీ కొనసాగే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.



బస్టాండులోకి బస్సు వచ్చీరాగానే సీట్ల కోసం ఎగబడుతున్న ప్రయాణికులు

మోటార్ సైకిళ్ల చోరీ కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



నిందితులు, స్వాధీనం చేసుకున్న వాహనాలను చూపుతున్న ఎస్ఐ రోషన్

సింహాద్రిపురం, జనవరి 17: మండల పరిధిలో మోటార్ సైకిళ్లు దొంగిలించిన కేసులో ఇద్దరు వ్యక్తులను బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఎస్కే. రోషన్ తెలిపారు. ఎస్ఐ సమాచారం మేరకు.. ఈ నెల 11వ తేదీ కడపనాగయ్యపల్లికి చెందిన ఓ రైతు తన చీనీ తోట వద్ద వున్న ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అలాగే ఈ 13వ తేదీ అగ్రహారం గ్రామంలో ఓ రైతు చీనీ తోట వద్ద వుంచిన టీవీఎస్ ఎక్సెల్ వాహనం చోరీకి గురైంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసుల ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టారు. అనుమానితులుగా గుర్తించిన సింహాద్రిపురానికి చెందిన మామిళ్ల రామాంజనేయులు, అయ్యర్ రాములను విచారించగా వాహనాలు దొంగిలించినట్లు వారు ఒప్పుకొన్నట్లు ఎస్ఐ తెలిపారు. దొంగిలించిన వాహనాలు స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసి.. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద, చీనీ తోటల వద్ద వాహనాలు పార్కింగ్ చేసినప్పుడు సైడ్ లాక్ వేసి జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ సూచించారు.

హోటల్‌లో విజిలెన్స్ తనిఖీలు

- ఐదు గ్యాస్ సిలిండర్లు సీజ్



సిలిండర్లను సీజ్ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

కడప (క్రైం), జనవరి 17: నగర పరిధిలోని సీకేదిన్నె మండలం క్రిష్ణాపురం గ్రామం కేఎస్ఆర్ఎం కాలేజీ ఎదురుగా ఉన్న హోటల్‌ను కడప విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ షేక్ మాసూం బాషా ఆదేశాల మేరకు మంగళవారం ఆ హోటల్‌ను తనిఖీ చేయగా గృహావసరాలకు ఉపయోగించే సిలిండర్లు హోటల్‌లో వాడుతున్నట్లు గుర్తించారు. ఆ మేరకు ఐదు సిలిండర్లను సీజ్ చేసి, హోటల్ యజమాని ఎం.నరసింహారెడ్డిపై కేసు నమోదు చేశారు. హోటల్ యజమానులందరూ వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ సిలిండర్లను వాడరాదని, కమర్షియల్ సిలిండర్లను వాడాలన్నారు. లేదంటే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు రెడ్డప్ప, బాలగంగాధర్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ సౌజన్య, కడప సీఎస్‌డీటీ, హెడ్‌కానిస్టేబుల్ జనార్ధన్‌రావు, హరినాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పోలీసుల తనిఖీలు

- భారీగా నగదు, బంగారు స్వాధీనం



తనిఖీల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు నగలు, నగదు

కడప (క్రైం), జనవరి 17: జిల్లా వ్యాప్తంగా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు బుధవారం పోలీసులు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో కడప నగరంలోని 1వ గాంధీ సర్కిల్ వద్ద వన్‌టౌన్ సీఐ సి.భాస్కర్‌రెడ్డి సిబ్బందితో తనిఖీ చేస్తుండగా పల్లా వెంకటేశ్ వద్ద ఎటువంటి బిల్లులు లేకుండా రూ.2,83,500 నగదు, 796.700 గ్రాముల బంగారు వస్తువులు తీసుకెళుతుండగా పట్టుకున్నారు. మొత్తం విలువ రూ.50,43,782లుగా నిర్ధారించారు. తిరుపతి ఆదాయపన్ను శాఖ అధికారులకు పంపారు. అలాగే నగరంలోని మునిరావు స్ట్రీట్ వద్ద తనిఖీ చేస్తుండగా నత్తి ఫారుక్‌ఖాన్ రూ.5లక్షలు, నత్తి మాబు షరీఫ్ రూ.2.50 లక్షలు ఎటువంటి బిల్లులు లేకుండా తీసుకెళుతుండగా ఆ నగదును సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, రంగస్వామి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

స్కూటీలో ఉన్న రూ.8లక్షల నగదు సీజ్

కడప నగరం రెండో గాంధీబొమ్మ వద్ద బుధవారం వన్‌టౌన్ ఎస్ఐ సంజీవరాయుడు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. కడప సాయిపేటకు చెందిన బొడ్డెచర్ల సుబ్బరాయుడు స్కూటీని తనిఖీ చేసి.. డిక్కీలో ఉన్న రూ.8లక్షల నగదును గుర్తించారు. ఆ డబ్బుకు సంబంధించిన ఎలాంటి బిల్లులు లేకపోవడం, సరైన సమాధానం చెప్పకపోవడంతో తిరుపతి ఐటీ శాఖకు అప్పగించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రూ.14.50 లక్షల నగదు పట్టివేత



సీజ్ చేసిన నగదును చూపుతున్న టూటౌన్ సీఐ ఇబ్రహీం, సిబ్బంది

ప్రొద్దుటూరు, జనవరి 17: ప్రొద్దుటూరు పట్టణం మెయిన్ బజార్‌లో ఓవ్యక్తి సంచిలో 14.50 లక్షల నగదుతో వెళుతుండగా టూటౌన్ పోలీసులు తనిఖీల్లో పట్టుబడింది. బుధవారం టూటౌన్ పరిధలో సీఐ ఇబ్రహీం ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. నెల్లూరు జిల్లా దుత్తలూరుకి చెందిన జయరామిరెడ్డి అనే వ్యక్తి తన కుమార్తె వివాహంకోసం ప్రొద్దుటూరులో బంగారు కొనుగోలు చేయడానికి రూ.14.50 లక్షల నగదును బ్యాగులో పెట్టుకొని మెయిన్ బజార్‌లో వెళుతుండగా పోలీసులు అనుమానంతో తనిఖీ చేశారు. నగదుకు సంబంధించిన ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేశారు. తిరుపతి ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. కాగా జయరామిరెడ్డి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డికి బంధువు కావడంతో ఆయన టూటౌన్‌కు స్వయంగా వెళ్లి బిడ్డ పెళ్లి కోసం బంగారు కొనడానికి డబ్బు తీసుకెళుతుంటే సీజ్ చేయడం సరికాదని.. అతని డబ్బు అతనికి ఇవ్వాలని కోరారు. దీంతో టూటౌన్ సీఐ ఇబ్రహీం తన పరిధిలో లేదని.. ఆధారాలు చూపకుండా నగదు ఇవ్వడం కుదరదని ఎమ్మెల్యేకు తెలిపారు.

ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ సమీపంలో...

ఎర్రగుంట్ల, జనవరి 17: ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం సాయంత్రం స్పెషల్‌పార్టీ పోలీసుల తనిఖీలో రూ.4.50లక్షల నగదు, రెండు కేజీల బంగారు పట్టుబడినట్లు సీఐ ఈశ్వరయ్య తెలిపారు. తమిళనాడుకు చెందిన విష్ణువర్ధన్, కరుణాకర్, చక్రపాణి కలిసి బంగారు, నగదును ఎలాంటి బిల్లులు లేకుండా ప్రొద్దుటూరు నుంచి తమిళనాడుకు తీసుకెళుతుండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కె.సుగుమంచిపల్లె చెక్‌పోస్టు వద్ద...

కొండాపురం, జనవరి 17 : మండలంలోని కె.సుగుమంచిపల్లె చెక్‌పోస్టు వద్ద బుధవారం రాత్రి పోలీసులు రూ.2 లక్షల నగదు సీజ్ చేశారు. కొండాపురం సీఐ వేణుగోపాల్, తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా.. కడప నుంచి బళ్లారికి కారులో వెళుతున్న సయ్యద్ జిలాని బాషా అనే వ్యక్తి నుంచి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించిన సరైన ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.

జమ్మలమడుగులో...

జమ్మలమడుగు, జనవరి 17: జమ్మలమడుగులోని ఎస్ఆర్ పెట్రోలు బంకు మలుపు వద్ద బుధవారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. సున్నపురాళ్లపల్లె గ్రామానికి చెందిన పి.నాగయ్య అనే వ్యక్తి ఎలాంటి రశీదులు లేకుండా రూ.1.80 లక్షలు తెస్తుండగా తనిఖీ చేసి పట్టుకున్నట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు తప్పనిసరి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

కడప(కలెక్టరేట్) జనవరి 17: సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులను కల్పించాలని కలెక్టర్ విజయరామరాజు ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లో జేసీ గణేష్‌కుమార్, డీఆర్వో గంగాధర్‌తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు(ఈఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన కనీస వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అందుకు సంబంధించి ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో 80 ఏళ్లకు పైబడిన ఓటర్లు, దివ్యాంగులను గుర్తించి, వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నియోజకవర్గాల వారీ సెక్టార్ అధికారులను వెంటనే నియమించాలన్నారు. స్టాటిస్టిక్ సర్వేలైన్స్ టీమ్‌ను, స్క్వాడ్స్‌ను నియమించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఎస్డీసీలు చంద్రమౌళి, కౌసర్‌భాను, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి ప్రభాకర్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాలకు ఏర్పాట్లు

గణతంత్ర దినోత్సవాలను నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విజయరామరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో 75వ గణతంత్ర వేడుకలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డీఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలసి అన్ని శాఖల అధికారు లతో సమావేశం నిర్వహించారు. 26న స్థానిక పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకల్లో జెండా వందనానికి అవసరమైన ఏర్పాట్లు, వేదికను అందంగా అలంకరించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబసభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలు, జిల్లా అభివృద్ధికి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటి చెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్లను ఏర్పాటు చేయాలని డీఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జలవనరుల శాఖ, వ్యవసాయ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ తదితరశాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్ర మాలను పండుగను తలపించేలా ఏర్పాట్లు చేయా లని డీఈఓను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ కృష్ణారావు, ఆర్డీఓలు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా కార్మికులకు రక్షణ కల్పించేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయరామరాజు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబరులో జిల్లా క్రైసిస్ గ్రూప్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని పరిశ్రమల్లో రక్షణకు పటిష్టమైన చర్యలు, చుట్టు పక్కల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలశాఖ, ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, ఫైర్‌శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, ఆయా కంపెనీల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. 15రోజులకు ఒకసారి పరిశ్రమలను తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తుషార్ డూడీ, డీఆర్వో గంగాధర్‌గౌడ్, ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ నాగరాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీలో డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ విద్యార్థికి అవార్డు

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 17: రాష్ట్ర యువజనోత్సవాల్లో భాగంగా కేఎల్ యూనివర్శిటీ (విజయవాడ)లో ఈ నెల 7 నుంచి 9 వరకు యువజన సర్వీసులశాఖ ఏపీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ నిర్వహించిన యువ-2024 ఏపీ స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో ఫొటోగ్రఫీ కాంపిటీషన్‌లో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ విద్యార్థి విల్సన్‌కు తృతీయ బహుమతి లభించింది. ఈ బహుమతిని కె.శారదాదేవి ఐఏఎస్ (కమిషనర్ ఆఫ్ యూత్ సర్వీసెస్ అండ్ ఎండీ, ఏపీ స్టేట్ గవర్నమెంటు ఆఫ్ ఏపీ) చేతుల మీదుగా తీసుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఏఎఫ్ఏయూ విద్యార్థికి బహుమతి రావడం పట్ల యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈసీ సురేంద్రనాథరెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫొటోగ్రఫీ కోఆర్డినేటర్ డాక్టర్ సంపత్‌కుమార్ విద్యార్థిని అభినందించారు.

ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళం

సికెదిన్నె, జనవరి 17: బయనపల్లె అభయ ఆంజనేయస్వామి దేవస్థానం నిర్మాణానికి తుమ్మల పరమేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు రూ.2 లక్షలు విరాళం అందజేశారు. ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్థులంతా కలిసికట్టుగా కృషి చేస్తున్నారు.

ఈ విషయం సంక్రాంతి పండుగకులండన్‌నుంచి స్వగ్రామానికి వచ్చిన తుమ్మల పరమేశ్వర్‌రెడ్డికి తెలపడంతో ఆయన సానుకూలంగా స్పందించి రూ.2లక్షలు విరాళం చెక్కు రూపంలో అందజేశారు.

చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించినపుడే రాజ్యాధికారం

- బీసీ ప్రజాతంత్ర చర్చా వేదికలో బీసీ నేతల వెల్లడి



పిడికిలి బిగించి ఐక్యతా నినాదం ఇస్తున్న బీసీ నేతలు

ప్రొద్దుటూరు, జనవరి 17: బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించుకున్నప్పుడే రాజ్యాధికారం వస్తుందని రాజకీయ పార్టీలను టికెట్లు అడుక్కుంటే రావని బీసీ ప్రజా బలంతో పోరాడితేనే వస్తాయని బీసీ నేతలు వెల్లడించారు. బుధవారం స్థానిక పద్మశాలీయ కళ్యాణమండపంలో బీసీ ప్రజాతంత్ర వేదిక సమన్వయకర్త పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెన్నాసరళాదేవి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో బీసీలకు రాజ్యాధికారంలో భాగం కల్పించడంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఒకే కులం చేతిలో రాజ్యాధికారం బందీగా వుందన్నారు. తద్వారా బీసీలు ఇతర కులాలకు ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు వుండటం వల్ల వారికి ప్రత్యేక నియోజకవర్గాలు రిజర్వు చేయడంతో వారు రాజ్యాధికారంలో భాగం అవుతున్నారన్నారు. జనాభాలో 60 శాతం వున్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రాకుండా అగ్రకుల పార్టీలు అడ్డుకుంటున్నాయన్నారు. దేశంలో బీసీ కుల గణన జరిగితే బీసీలకు 55 శాతం రిజర్వేషన్లు వస్తాయన్నారు. రాజకీయ పార్టీలకు టికెట్లు ఇవ్వమని వారి దయా దాక్షిణ్యాల మీద బీసీలు ఈ రోజు ఆధారపడుతున్నారన్నారు. ప్రొద్దుటూరులో బీసీలకు టికెట్లు కేటాయించేలా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. రాజకీయాల్లోకి రావాలంటే ప్రజాస్వామ్యంలో ఎవరికైనా సమాన ప్రాతినిధ్యం వున్నప్పటికి నేడు కోట్ల రూపాయల డబ్బులు లేకుండా రాజకీయాలు చేయలేని పరిస్థితి అన్ని పార్టీలు కల్పించాయన్నారు. భూకబ్జాలు, ఇసుక, గనులు, ఎర్రచందనం దోపిడీ, క్రికెట్ బెట్టింగ్ లాంటి వన్నీ చేస్తేనే నేడు రాజకీయాల్లో పోటీ పడగల పరిస్థితులు వచ్చాయన్నారు. ఇది మార్చుకోనంత వరకు బీసీలు రాజకీయాల్లో అగ్రవర్ణాలతో పోటీ పడలేరన్నారు. బీసీలు ప్రజాబలం నిర్మించుకుని చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించుకునేందుకు పోరాటాలకు నడుం బిగించాలన్నారు. సమావేశంలో బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేత పొణ్యం సుబ్బరాయుడు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, టీడీపీ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పొణ్యం సావిత్రమ్మ, సామాజికవేత్త డాక్టర్ మల్లెల భాస్కర్, సాహిత్యవేత్త జింకా సుబ్రహ్మణ్యం, న్యాయవాది గొర్రె శ్రీనివాసులు, బీసీ సమాఖ్య నేతలు శివనారాయణ, బీవీరాజు, క్రిష్టయ్య యాదవ్, సర్పంచు జొల్లు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకే తలమానికంగా క్రికెట్ స్టేడియం అభివృద్ధి



నూతనంగా నిర్మించిన రోడ్డును ప్రారంభిస్తున్న కలెక్టర్ పీఎస్ గిరీషా

రాయచోటిటౌన్, జనవరి 17: అన్నమయ్య జిల్లాకే తలమానికంగా రాయచోటి మండల పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామం నక్కవాండ్లపల్లె వద్ద నూతనంగా నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియాన్ని అభివృద్ధి చేస్తున్నామని కలెక్టర్ పీఎస్ గిరీషా అన్నారు. బుధవారం ఆయన స్టేడియంలోకి వెళ్లేందుకు రాయచోటి-సుండుపల్లె రోడ్డు నుంచి స్టేడియం వరకు ఏర్పాటు చేసిన నూతన తారురోడ్డును, దిగువ అబ్బవరంలో గల ఎంఐజీ లేఅవుట్లకు ఏర్పాటు చేసిన అప్రోజ్ రోడ్డును ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఐజీ లేఅవుట్‌లో నిర్మించకునే ఇళ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, కమిషనర్ గంగాప్రసాద్, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ నందన్, ఆర్‌అండ్‌బీ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కారు ఢీకొని స్కూటరిస్టు మృతి

మైదుకూరు, జనవరి 17: ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతుండగా కారు ఢీకొన్న ప్రమాదంలో యువ రైతు మృతి చెందిన ఘటన మైదుకూరు మండలంలోని ప్రకాశ్‌నగర్ వద్ద బుధవారం రాత్రి జరిగింది. బి.మఠం మండలం లింగలదిన్నెపల్లెకు చెందిన కొండారెడ్డి (45) మైదుకూరు నుంచి ద్విచక్రవాహనంపై వెళుతుండగా ప్రకాశ్‌నగర్ వద్దకు రాగానే మైదుకూరు వైపు వస్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్యా పిల్లలు ఉన్నట్లు తెలస్తోంది. కాగా ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

విశ్రాంత ఉద్యోగులకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలి

లేదంటే రానున్న ఎన్నికల్లో వైసీపీని గద్దెదించుతాం ● ధర్నాలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల డిమాండ్



నిరసన ధర్నా చేస్తున్న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు

కడప (మారుతీనగర్) జనవరి 17: ఆర్టీసీలో పనిచేస్తూ రిటైర్ట్ అయిన ఉద్యోగులకు పెన్షన్‌గా రూ.5వేలు ఇవ్వాలని లేని పక్షంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని గద్దె దించేందుకు విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలు సిద్ధంగా వున్నాయని వైఎస్ఆర్ ఏపీఎస్ఆర్‌టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేత రఘునాథరెడ్డి హెచ్చరించారు. 2014 సెప్టెంబరు 1కు ముందు రిటైర్ట్ అయిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు కేవలం రూ.1,000 నుంచి రూ.2,000 మాత్రమే పెన్షన్‌గా వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రూ. 5వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసీ కడప రీజనల్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఐదేళ్లగా పెన్షన్ పెంచాలని కోరుతున్నా ఫలితం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 60వేల మంది విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబాలతో కలిసి రెండు నుంచి ఆరు లక్షల మంది ఓటర్లు వున్నారన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చే లోపల పెన్షన్ పెంచకపోతే వైసీపీకి ఓట్లేసే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో పలువురు పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల రాకతో వైసీపీలో గుబులు

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు

కడప(కలెక్టరేట్)) జనవరి 17: వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధకురాలు వైఎస్ షర్మిల రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ పగ్గాలు చేపట్టడం శుభపరిణామని, దీంతో వైసీపీలో గుబులు మొదలైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతంరెడ్డితో కలసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 135 ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీఅని, అలాంటి పార్టీకి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండు పర్యాయాలు పీసీసీగా ఉన్నారని, ఆయన వారసురాలిగా వైఎస్ షర్మిల పీసీసీ పగ్గాలు చేబట్టిన మొదటి మహిళ అన్నారు. ఒక లేడీ పార్టీకి, కొత్త లేడీ అధ్యక్షురాలంటూ వైసీపీ నేతలు వ్యంగ్యాస్త్రాలు చేయడం సిగ్గు చేటన్నారు. పార్టీని, షర్మిలను విమర్శించే నేతల నోళ్లు మూయించేలా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటనుందని హెచ్చరించారు. అవాకులు, చెవాకులు మానకపోతే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి చీకటి చార్లెస్, పీసీసీ డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్యామలాదేవి, మానవ హక్కుల జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర నేత సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షిఫ్ట్ ఆపరేటర్ నిర్లక్ష్యం.. లైన్‌మెన్‌కు విద్యుదాఘాతం

పీలేరు, జనవరి 17: షిఫ్ట్ ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు జేఎల్ఎంలకు గాయాలైన సంఘటన బుధవారం పీలేరు మండలం తలపుల గ్రామంలో జరిగింది. తలపుల సచివాలయంలో కె.హరీశ్(27), ఆర్.మునిప్రసాద్(25) గ్రేడ్-2 జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నారు. తలపుల పంచాయతీ పరిధిలోని అబ్బిరెడ్డిగారిపల్లె, మల్లేశ్వరపురం ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల సమస్యలు ఉండడంతో తలపుల సబ్-స్టేషన్‌లో ఎల్‌సీ(లైన్ క్లియర్) తీసుకుని మధ్యాహ్నం 1 గంటకు మరమ్మతులు ప్రారంభించారు. అయితే మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో సబ్-స్టేషన్‌లో విధుల్లో షిఫ్ట్ ఆపరేటర్ బాలాజీ మద్యం మత్తులో అబ్బిరెడ్డిగారిపల్లె ప్రాంతానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాడు. దీంతో లైన్‌పై పనులు చేస్తున్న హరీశ్, మునిప్రసాద్ విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయారు. ఈ విషయం గమనించిన గ్రామస్థులు హుటాహుటిన వారిని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హరీశ్ పరిస్థితి విషమంగా ఉండడంతో వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తరలించారు. మునిప్రసాద్ పరిస్థితి మెరుగ్గా ఉండడంతో పీలేరులో చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనను ట్రాన్స్‌కో అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. పీలేరు ఈఈ మునిచంద్ర సంఘటనా స్థలంతోపాటు తలపుల సబ్-స్టేషన్‌ను పరిశీలించారు. ఈఈ వచ్చిన విషయం తెలుసుకున్న స్థానికులు బాలాజీని సస్పెండ్ చేయాలని కోరుతూ సబ్-స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు.


వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఢిల్లీలో పోరాటం



వాల్మీక సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

మదనపల్లె అర్బన్, జనవరి 17: ఎస్టీ రిజర్వేషన్ కోసం ఢిల్లీలో పోరాడనున్నట్లు వాల్మీకిసంఘం నాయకులు తెలిపారు. బుధవారం ఏపీ రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు గంపల గంగురాజు, జాతీయ కార్యదర్శి మక్కినేని వేణుగోపాల్, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మేకల విజయమోహన్, రాష్ట్ర కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు టేకుపల్లి శ్రీనివాసులు సమావేశంలో పాల్గొని నూతన కమిటీని ఎంపిక చేశారు. జాతీయ కార్యదర్శిగా మక్కినేని వేణుగోపాల్, సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీలుగా కొత్త ఉడుముశంకర, అరవి లక్ష్మీనారాయణ, రాయలసీమ జాయింట్ సెక్రటరీ చెన్నం శ్రీరాములు, రాయలసీమ అధికార ప్రతినిధి నందకుమార్, రాయలసీమ సెక్రటరీ చెన్నవ నాగరాజ, జిల్లా సెక్రటరీ చెన్నం శశిధరబాబు, జిల్లా అధికార ప్రతినిధిగా తలారి కృష్ణప్ప, జిల్లా యూత్ ప్రెసిడెంట్ సాకే శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలే శ్రీనివాసులను ఎన్నుకుని నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా గంగప్పల గంగరాజు, విజయ మోహన్ మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం గల్లీ నుంచి ఢిల్లీకి పోరాటం చేరుకుందని తెలిపారు.



CHANGE OF SURNAME

I, Korrapadu Muni Vara Prasad (Old Name) S/o Korrapadu Muniswamy, R/o 13/198-Up, Thyagaraju Street, Proddatur Town & Mandal, YSR District, A.P. changed my Sur Name as KORRAPATI MUNI VARA PRASAD (New Name) Henceforth My name is KORRAPATI MUNI VARA PRASAD AJC-000

LOSS OF PASS PORT

I, SHAIK YASEEN BANU W/o. SHAIK MAHAMD DAWOOD residing at Door No.N-17-145. SANGAMPET. KADAPA. YSR. Dist., A.P-516001. Iam the holder of Indian Passport bearing no: M1554211. The said Passport was lost by me, while I was going to Xerox at Ameen Peer Darga Circle, Kadapa, AJC-000

WANTED

SLN DEVELOPERS, Railway Koduru, Venkatagiri Branchesలో పని చేయుటకు CRO, PRO, Computer Operators, Accountants కావలెను. Cont. 85558 48757, 90599 68734 AJT - 6000

CHANGE OF NAME

★ I, SHAIK ARIFULLA (old name). R/O #3/2039, Rajareddy Street, Kadapa, YSR district, A.P., India. Have changed my name to PEER SHAIK ARIFULLA (new name). AJH-002118

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647 AJA- 150694

బాడుగకు ఇవ్వబడును

కడప నగరంలో క్రొత్త బైపాస్, వై.ఎస్.ఆర్. విగ్రహం సర్కిల్ దగ్గర రాజంపేట రోడ్డు, పద్మావతి నగర్ వద్ద 100x70 అడుగులుగల స్థలం, చుట్టూ ప్రహరిగోడ, లోపల 16x50 అడుగులుగల షెడ్డు బాడుగకు ఇవ్వబడును. బాత్‌రూమ్, వాటర్ సౌకర్యము కలదు. సెల్ : 92478 10338 Ajc-000

CHANGE OF NAME

★ I. SHAIK ARIFULLAH (old name), R/O # 3/2039, Rajareddy Street, Kadapa, YSR district, A P India. Have changed my name to PEER SHAIK ARIFULLA (new name) h/o Peer Shaik Karimunnisa AJH-002115

CHANGE OF NAME

★ I, SHAIK KARIMUNNISA(Old Name), Resident of # 3/2039, Rajareddy Street, KADAPA, A P. India, I have changed my name to PEER SHAIK KARIMUNNISA (New Name). AJH-002116

CHANGE OF NAME

★ I, SHAIK KAREEMUNNISA(Old Name). Resident of # 3/2039, Rajareddy Street, KADAPA, A.P, India. I have changed my name to PEER SHAIK KARIMUNNISA (New Name) W/o Peer Shaik Arifulla. AJH-002117

LOST

★ I, MOHAMMED KHWAJA RAHAMATHULLAH S/o MOHAMMED HAMEEDULLAH, Resident of # 11/17, Ameen Peer road, KADAPA, I lost my Passport while home shifting from Dwaraka Nagar to Ameen peer road and lost at Ameen peer road Kadapa. Passport no: P8042611, IF FOUND KINDLY CONTACT ON 9848637345. AJH-002119

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ప్రీమియర్ లీగ్ క్రికెట్ విజేత సి.కొత్తపల్లె

బహుమతులందించిన పుత్తా సోదరులు



మొదటి బహుమతిని సి.కొత్తపల్లె జట్టుకు అందిస్తున్న యువనేతలు

వల్లూరు, జనవరి 17: సంక్రాంతి పండుగ సందర్భంగా అచ్చింతాయపల్లెలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. బుధవారం ఫైనల్ మ్యాచ్‌లో అచ్చింతాయపల్లె జట్టుపై సి.కొత్తపల్లె క్రికెట్ జట్టు విజయం పొందారు. బహుమతులును టీడీపీ యువనేతలు పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి నగదు, ట్రోఫీలను అందించారు. అనంతర సమావేశంలో వారు మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. స్నేహం పెంపొందేందుకు క్రీడా మైదానం చక్కటి ఆటస్థలమన్నారు. సంక్రాంతి పండుగకు పోటీలు నిర్వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా యువత చదువు, తాము ఏదోక క్రీడారంగాన్ని ఎంచుకుని వాటిని అందులో తమ నైపుణ్యం ప్రదర్శిస్తే చదువు, క్రీడలు ఎంతో మేలు కలగజేస్తాయన్నారు. గెలిచిన టీం సభ్యులకు అభినందనలు తెలిపారు. మొదటి బహుమతి సి.కొత్తపల్లె జట్టుకు రూ.50వేలు, రెండో జట్టుకు 30వేలు ట్రోఫీలు అందించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, రామక్రిష్టారెడ్డి, రామసుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, యల్లారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి, టీడీపీ జిల్లా యువత అధ్యక్షుడు యల్లారెడ్డి, మండల పరిధిలోని పుత్తా అనుచరులు భారీ సంఖ్యలో క్రికెట్ తిలకించేందుకు తరలివచ్చారు.

చంద్రబాబు సభ విజయవంతం చేయాలి

చెన్నూరు, జనవరి 17: కమలాపురంలో శుక్రవారం మధ్యాహ్నం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నిర్వహించే రా..కదలిరా సభకు మండల టీడీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ మండల కన్వీనరు విజయభాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం వైసీపీని మట్టి కరిపించేందుకు ప్రతి కార్యకర్తా సభకు రావాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో ఉక్కు పరిశ్రమ రాకుండా చేశారని, ఉద్యోగాలు రాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత బాగు కోసం వారికి ఉద్యోగాలు అందించేందుకు అన్ని వర్గాలను బాగు పరిచేందుకు కమలాపురంలో సభ ఏర్పాటు చేస్తున్నామని, ఈసభకు మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఆయన కోరారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రామకోటిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, టీడీపీ మండల కార్యదర్శి పాలగిరి సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచులు మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

'సీఎం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు'

వేంపల్లె, జనవరి 17: దావోస్ ఆర్థిక వేదికపై సీఎం జగన్, పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి నిర్లక్ష్యం వహించడం తగదని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా అన్నారు. పాల్గొనకపోవడానికి కారణాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ దేశాలు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు పోటీపడి దావోస్‌లో జరిగే ఆర్థిక వేదికలో పాల్గొనేందుకు తహతహలాడి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నం చేస్తుంటాయన్నారు. వచ్చే ఎన్నికల్లో స్థానాల ఎంపికలో ఉన్న శ్రద్ధ పరిశ్రమల పెట్టుబడులు సాధించే ప్రక్రియలో లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మద్దిలేటి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మట్కా బీటర్లు అరెస్టు - రూ.44180 స్వాధీనం

వేంపల్లె, జనవరి 17: వేంపల్లెలో మట్కా రాస్తున్న 11 మందిని అరెస్టు చేసినట్లు సీఐ చాంద్‌బాష తెలిపారు. ఎస్ఐ తిరుపాల్‌నాయక్, పోలీసు సిబ్బంది దాడులు చేయగా మట్కా రాస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.44180 నగదు, మట్కా స్లిప్పులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వేంపల్లె రాజీవ్‌నగర్ కాలనీ సమీపంలో జూదమాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద రూ.5500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

ఆదర్శప్రాయుడు శ్రీ కృష్ణదేవరాయలు

జయంతి వేడుకలో సీఆర్‌సీ ● మూడు నెలల్లో శ్రీకృష్ణదేవరాయల పాలన రాబోతోంది : బీటెక్ రవి

కడప (మారుతీనగర్) జనవరి 17: విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీ కృష్ణదేవరాయలు నేటి పాలకులకు ఆదర్శప్రాయుడని ఎంఎల్‌సి సి.రామచంద్రయ్య, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి. హరిప్రసాద్, జనసేన ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ సుంకర శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీ కృష్ణదేవరాయలు 533వ జయంతిని పురస్కరించుకుని ఆర్టీసీ కడప డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కండక్టర్ సగినాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘననివాళులర్పించి మాట్లాడారు. రాయలసీమను రతనాలసీమగా ఖ్యాతినార్జించేలా పాలన సాగించిన ధీరుడిగా శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు అమరప్ప, దుర్గాప్రసాద్, నేతలు తోట కృష్ణ, తుమ్మలకుంట శివశంకర్, ఎస్. మునెయ్య, వెంకటరమణ, మస్తాన్, రాము, కొండయ్య, తదితర నేతలు పాల్గొన్నారు.

అఖండ భారతదేశ చక్రవర్తి

అఖండ భారతదేశ చక్రవర్తుల్లో ప్రథముడు శ్రీకృష్ణదేవరాయలు అని అఖిల భారత యాదవ మహాసంఘం నేతలు అన్నారు. కృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా క్రిష్ణసర్కిల్‌లో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ప్రతాప్ యాదవ్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస మూర్తియాదవ్ మాట్లాడారు.

త్వరలో శ్రీకృష్ణదేవరాయల పాలన : బీటెక్ రవి

పులివెందుల టౌన్, జనవరి 17: ఏపీలో మరో మూడు నెలల్లో శ్రీకృష్ణదేవరాయల పాలన రాబోతోందని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పూలంగళ్ల సర్కిల్ వద్ద శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల హయాంలో రాయలసీమకు చేసిన సేవలను గుర్తుచేశారు. ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ రాజధాని లేని ప్రాంతంగా రాష్ట్రాన్ని మార్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. మరో మూడు మాసాలలో చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో శ్రీకృష్ణదేవరాయల పాలన రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. 19వ తేదీన చంద్రబాబునాయుడు కమలాపురంలో పర్యటిస్తున్నారని, ఆయన పర్యటన విజయవంతం చేయాలని టీడీపీ నేతలు, కార్యకర్త లకు పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





శ్రీకృష్ణదేవరాయలుకు నివాళులర్పిస్తున్న సీ. రామచంద్రయ్య, హరిప్రసాద్, తదితర బలిజసంఘ నేతలు - పులివెందులలో బీటెక్ రవి

శ్రీకృష్ణదేవరాయలుకు ఎంపీ నివాళులు

విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయలుకు కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. పాత పంచాయతీ కార్యాలయం వద్ద గల శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల పరిపాలన నేటి నేతలు, పాలకులకు స్ఫూర్తిదాయకమన్నారు.

సింహాద్రిపురంలో....

సింహాద్రిపురం, జనవరి 17: శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు బలిజ సంఘం అధ్యక్షుడు తుపాకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో బుడ్డయ్యపాళెంలో నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయలు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఉపాధ్యక్షుడు ఇండ్ల రామకృష్ణ, సభ్యులు ఇండ్ల కుమార్, శ్రీనివాసులు, టీరాజులు, సాంబశివుడు, రమణ, రామాంజనేయులు, డాక్టర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తేనే సమ్మెను విరమిస్తాం

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి ● షోకాజ్ నోటీసుకు అంగన్వాడీల సంజాయిషీ ● అర్బన్ సీడీపీఓ, రూరల్ బీపీసీకి సమాధాన పత్రాలు అందించిన అంగన్వాడీలు

కడప (నాగరాజుపేట), జనవరి 17: మా సమస్యలు ప్రభుత్వం తక్షణం పరిష్కరిస్తేనే సమ్మె విరమిస్తామని, అంతవరకూ ఆపే ప్రసక్తి లేదని, మీ షోకాజ్ నోటీసులకు ఇదే మా సంజాయిషీ అని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి తేల్చి చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలు నగరంలోని ప్రెస్‌క్లబ్ నుంచి ర్యాలీగా వెళ్లి అర్బన్ సీడీపీఓ, రూరల్‌లో బీపీసీకి సమాధాన పత్రాలు అందించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నోటీసులోని 11వ పాయింట్ ప్రకారం యూనియన్ ద్వారా సమ్మె నోటీసు ఇచ్చి చట్ట ప్రకారమే సమ్మెలో పాల్గొన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను అణచివేయాలనే దురుద్దేశంతో సమ్మె చట్ట విరుద్ధమని చెబుతోందని ఆరోపించారు. ఈ నెల 6న జీఓ నెం.2 ద్వారా ఎస్మాను ప్రయోగించడం దారుణమన్నారు. మేము సమ్మె ప్రారంభించి నప్పుడు చట్టబద్ధమైనదని, 6వ తేదీ నుంచి చట్ట వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం నాలుగేళ్లగా నెలకు రూ.11,500 జీతం మాత్రమే ఇచ్చిందే తప్ప అదనంగా పెంచలేదన్నారు. 2018లో అప్పటి ప్రభుత్వం అంగన్వాడీల జీతం నెలకు రూ.3వేలు పెంచిందన్నారు. జగన్ ప్రభుత్వంలో ఇప్పటి వరకు పెంచిన దాఖలాలే లేవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మా జీతాలు పెంచమని అడిగితే ప్రభుత్వం మాపై కక్ష గట్టి ఇలా ప్రవర్తిస్తోందని ఆరోపించారు. మీ నోటీసులో లబ్ధిదారులకు అంగన్వాడీలు అసౌకర్యం కల్పించినట్లుగా ఉందన్నారని, అయితే లబ్ధిదా రులు ఎవరూ ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్నారు. ప్రభుత్వం నుంచి రావాలసిన పౌష్టికాహారం సరిగా అందడం లేదన్నారు. ఈ విషయం అంగన్వాడీ సెంటర్లలోని రికార్డులు పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. వైఎస్ఆర్ పోషణ పంపిణీ తరువాత 2023 డిసెంబరు 12 నుంచి సమ్మెను ప్రారంభించామన్నారు. ఐసీడీఎస్ ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇంత మొండిగా ఎప్పుడూ ప్రవర్తించలేదన్నారు. ఇప్పటి వరకూ జరిగిన చర్చల్లో ప్రభుత్వం వేతనాలు పెంచే ప్రసక్తి లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం జగన్ చెప్పిన హామీలనే మేం అడుగుతున్నామన్నారు. తామేమీ గొంతెమ్మ కోరికలు కోరడంలేదన్నారు. సీఎం వాగ్ధానాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఆ వాగ్దానం తప్పినందు వల్లనే మేం సమ్మె బాట పట్టామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీలను అర్థం చేసుకుని మా యూనియన్ నేతలతో చర్చించి మా డిమాండ్లు పరిష్కరిస్తే మేము డ్యూటీలో జాయిన్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై పెడచెవిన పెట్టి అంగన్వాడీలపై ఎటు వంటి దుర్మార్గ చర్యలు తీసుకున్నా ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి డీఎం ఓబులేసు, అంగన్వాడీ వర్క ర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు అంజనీదేవి, వినీల, పోలమ్మ, వెంగమాంబ, శాంతి, రూరల్ నాయకురాలు సావిత్రి, నాగలక్ష్మి, పద్మ, గంగోజి, సీఐటీయూ నేతలు ఉదయ్, పవన్, గిరి పాల్గొన్నారు.





అర్బన్ సీడీపీఓకు, రూరల్‌లో బీపీసీకి సంజాయిషీ అందిస్తున్న అంగన్వాడీలు

క్రీడల ద్వారా పేరు ప్రఖ్యాతులు

వేంపల్లె, జనవరి 17: క్రీడల ద్వారా పేరు ప్రఖ్యాతులు వస్తాయని చదువు, క్రీడలు ముఖ్యమేనని జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి అన్నారు. బక్కన్నగారిపల్లెలో మాజీ సర్పంచు కృష్ణానాయక్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేత అల్ట్రా టీమ్‌కు ట్రోఫీ, నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచు మల్లయ్య, ఎంపీటీసీ వరాలమ్మ, మాజీ సర్పంచు నాగసుబ్బయ్య, బయన్న, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, యువనేత ప్రీతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతను తెలిపేదే ఎన్ఎస్ఎస్ : డీన్



శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్

లింగాల, జనవరి 17: సామాజిక బాధ్యతను తెలుసుకునేందుకు జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) దోహదపడుతుందని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ విద్యార్థులకు తెలియజేశారు. ఇప్పట్ల సచివాలయంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో డీన్ మాట్లాడుతూ కళాశాల దత్తత తీసుకున్న గ్రామంలో ప్రజలతో మమేకం కావాలన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర వాటిపై సమస్యలు తెలుసుకోవాలన్నారు. గ్రామంలో 23వ తేదీ వరకు ప్రత్యేక శిబిరం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచు అంకాళమ్మ, సుధీర్, ఎన్ఎస్ఎస్ అధికారి నజ్మా, అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, కుమారి పావన దీప్తి, డాక్టర్ రాజశేఖర్, ఎస్.వి.సుబ్బారెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రానికి గ్రీన్‌సిగ్నల్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చక్రాయపేట, జనవరి 17: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో టెన్త్ పరీక్షలు నిర్వహించేందుకు విద్యాశాఖ డిప్యూటీ డీవైఈఓ కృష్ణప్ప గ్రీన్ సిగ్నల్ తెలిపారు. పాఠశాలలో వసతులు, ప్రహరీ, గదులపై పూర్తి సమాచారం ఇవ్వాలని ఎంఈఓ రామచంద్రా రెడ్డిని ఆదేశించినట్లు తెలిసింది. ఈనెల 12వ తేదీన ఆంధ్రజ్యోతి లో పరీక్ష కేంద్రానికి నోచుకోని మండల కేంద్రం పాఠశాల అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు సెంటర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎంతోమంది పేదవారు దూరప్రాంతాల నుంచి 20కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉం డగా చక్రాయపేటలో పరీక్షలు నిర్వహిస్తే సమస్య ఉండదని ఆంధ్రజ్యోతిలో వార్త ప్రచురితమైంది.

'షర్మిల సారథ్యంలో కాంగ్రెస్ బలోపేతం'

చెన్నూరు, జనవరి 17: రాష్ట్రంలో వైఎస్ షర్మిల పీసీసీ పగ్గాలు చేపట్టడంతో కాంగ్రెస్ మరింత బలోపేతం కానుందని కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం చెన్నూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ కాసింత వెనకబడినా ప్రజల్లో ఇప్పటికీ కాంగ్రెస్‌పై ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఇటీవల పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు అగ్రనాయకత్వం అన్వేషించగా అందులో దివంగత సీఎం వైఎస్ తనయ షర్మిల సరైన నాయకురాలని ఆమెకు బాధ్యతలు అప్ప గించడం హర్షణీయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు యువ తేజం కావాలని వారికి సీనియర్ నేతల ఆలోచనలు, సహాయ సహకారాలు ముఖ్యమన్నారు.

ఇవి రెండూ షర్మిలలో పుష్కలంగా ఉన్నాయని అందుకే కాంగ్రెస్ రాష్ట్రంలో బలోపేతమై రాబోయే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు, స్థానాలు సాధించే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

డిక్సన్‌లో సంక్రాంతి సంబరాలు



మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కడప (కల్చరల్), జనవరి 17: కడప నగర శివార్లలోని ఇండస్ట్రియల్ పార్కులో డిక్సన్ కంపెనీ కార్మికులు సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. పని వత్తిడిని అధిగమించేందుకు పండుగ వాతావరణంలో కార్మికుల కోసం రంగోలి ట్రెడిషనల్ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించామని ఆ కంపెనీ హెచ్ఆర్ మేనేజరు నరేష్ తెలిపారు. మా ప్రాంగణలో ఇలాగే ప్రతి నెలా కార్మికుల కోసం స్పోర్ట్స్ నిర్వహిస్తామని, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక గ్రూపులో ఐదుగురు చొప్పున 103 టీమ్‌లుగా పోటీల్లో పాల్గొన్నారు. పాల్గొన్న గ్రూపులకు 1, 2, 3 బహుమతులు ఈ నెల 20తేదీన అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అకౌంట్ డిపార్ట్‌మెంటు నుంచి బల్జిత్, ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ నుంచి ఓంప్రకాశ్, సుధీర్, మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి రామమోహన్ న్యాయనిర్ణేతలుగా హెచ్ఆర్ ఆఫీసర్లు మణికంఠరెడ్డి, పీరా తదితరులు పాల్గొన్నారు.

లూయీ బ్రెయిలీ విగ్రహం ఏర్పాటు చేయాలి

పులివెందుల రూరల్, జనవరి 17: ప్రత్యేక లిపి ద్వారా కంటిచూపును అందించిన స్ఫూర్తి ప్రదాత లూయీ బ్రెయిలీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఏపీ దివ్యాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన ఆయన మాట్లాడుతూ పులివెందులలో రోడ్ల విస్తరణ కార్యక్రమాలు, కొత్త సర్కిల్లు ఏర్పాటులో భాగంగా ఏదైన కూడలిలో లూయీ బ్రెయిలీ విగ్ర హం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరుచుక్కలతో స్పర్శ ద్వారా చదివే చుక్కల లిపిని కనుగొని చూపులేని దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన మహనీయుడి విగ్రహం ఏర్పాటుతో స్ఫూర్తి కలుగుతుందన్నారు. బ్రెయిలీ విగ్రహం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు రఘునాథరెడ్డి తెలిపారు. నెట్‌వర్క్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సంయుక్త కార్యదర్శి సునీల్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీదేవి



అనంతపురం టౌన్, జనవరి 17: అనంత వైద్య కళాశాల వైద్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి పులివెందుల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఇక్కడి ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ ఉద్యోగ విరమణ పొందగా ఏడు నెలలు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ప్రస్తుతం డాక్టర్ శ్రీదేవిని పులివెందుల మెడికల్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో బుధవారం ఆమెను అనంత వైద్య కళాశాలలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యాల రావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, షారోన్ సోనియా, కళాశాల వైద్యులు శ్యాంప్రసాద్, శంషాద్ బేగం, సంధ్య, సుచిత్రశౌరి, సరళ, దుర్గ, శంకర్, మధుసూదన్, వాల్మీకి శ్రీనివాస్, నిహారిక, సుమాస్ చంద్రబోస్, సుచన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పరదేశీనాయుడు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పులివెందుల రూరల్, జనవరి 17: బెస్తవారిపల్లె, ఇండస్ట్రియల్ ఫీడర్ల పరిధిలో గురువారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ మురళీకృష్ణ తెలిపారు. కడప రోడ్డు నుంచి గురుకుల పాఠశాల, మెడికల్ కళాశాల ప్రాంతాల్లో కొత్త లైన్ ఏర్పాటు చేస్తున్నందున ఈ అంతరాయం ఉంటుందని, రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం : ఎంపీ

పులివెందుల టౌన్, జనవరి 17: రైతుల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రూ.1.20కోట్లతో నిర్మించిన రైతు బజార్‌ను ప్రారంభించిన ఎంపీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, వైస్‌చైర్మన్ సర్వోత్తమరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డు సిబ్బంది, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

వ్యక్తిని కాపాడిన పోలీసులు



బండారు రవితో పోలీసులు

వల్లూరు, జనవరి 17: ఆత్మహత్యకు యత్నించిన ఒక వ్యక్తిని పోలీసులు కాపాడారు. వివరాలిలా ఉన్నాయి. కుమారునిపల్లె వాసి బండారు రవి కుటుంబ సమస్యల కారణంగా రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. మంగళవారం రాత్రి గంగాయపల్లె రైల్వే స్టేషన్ వద్ద ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకోబోయాడు. గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే వల్లూరు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ ఓబుల్‌రెడ్డి, కానిస్టేబుల్ ప్రసాద్‌రాజు సంఘటనా స్థలానికి చేరుకుని ఆత్మహత్య చేసుకోబోతున్న రవిని కాపాడారు. అనంతరం అతన్ని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అక్కడ కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులను పిలిపించి అప్పగించారు.

'శ్మశాన వాటిక పురోగతికి కృషి'

కడప (మారుతీనగర్) జనవరి 17: కొన్నేళ్లగా అలంఖాన్ పల్లె శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేస్తామని సీపీఐ నగర కార్యదర్శి వెంకటశివ, అలంఖాన్ పల్లె సీపీఐ నేతలు చెంచయ్య, నరసింహారావు, సోమవరపు సుబ్బరాయుడు, టీడీపీ నేత పుట్లూరు రాజ స్పష్టం చేశారు. 49వ డివిజన్‌లో యువతకు వివిధక్రీడాపోటీలను సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రీడల్లో విజేతలకు బుధవారం రాత్రి బహుమతి అందించారు. గ్రామానికి శ్మశానం కొరత ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. మురికినీటి కుంటలా తలపిస్తున్న శ్మశానాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పాలకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. వచ్చే కొత్త ప్రభుత్వమైనా శ్మశానాన్ని అభివృద్ధి చేస్తుందానని వారు ప్రశ్నించారు. అనంతరం వివిధ క్రీడాల్లో విజేతలకు బహుమతులు అందించారు. సీపీఐ, వైసీపీ నేతలు నాగరాజు, శ్రీనివాసులరెడ్డి, మధువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



బహుమతులు అందించిన సీపీఐ నేతలు

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవెల్2),భవనం సంఖ్య 02,బెరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదీన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో దేనినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేదీ: 25.01.2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం.42-107-7 & 8 ,1వ అంతస్తు ఓబుల్ రెడ్డి కాంప్లెక్స్, ఎన్.జి.ఓ కాలనీ, జయనగర్ కాలనీ కడప-516002

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
KDPA4PJ2307220003	GADDAM JEEVITHA	PRMLAPJ2304100002	GURAPPADU ANKALA
KDPA4PJ2307220004	GADDAM JEEVITHA	PRDTRPJ2307070002	YETHAPU ADI LAKSHMI DEVI
PRMLAPJ2307220003	KASAIAH THONDAM	JMLMDPJ2307060004	OBULESU AVULA
VEMPAPJ2307220003	BABA HUSSAIN BASHA SHAIK	KDPA4PJ2307060004	AMMAVARAM SWETHA
PRDTRPJ2307210001	RAJASAGAR RAMESWARAM	CUDP2PJ2307050001	OBULA REDDY
JMLMDPJ2307200003	E GURU PRASAD	VEMPAPJ2307050003	JAYAKRISHNA MELANGI
PRDTRPJ2307200001	GOLLAPUDI GOVINDAMMA	VEMPAPJ2307050004	Pakeer Basha Feerlasyyad
PRMLAPJ2307200006	NARESH BATTALA	VEMPAPJ2307040009	VEMAIAH THIRUMALASETTY
PRDTRPJ2307190001	AYYAPPU GURU VENKATA SURESH	PRDTRPJ2307030002	CHAKALI NARESH
VEMPAPJ2307190003	BABAJI SHAIK	PRDTRPJ2307010001	ACHUKATLA ANWAR BASHA
VEMPAPJ2307190004	DERANGULA ANJANA DEVI	VEMPAPJ2306300013	SHAMEER SHAIK
PRDTRPJ2307180001	GOLLAPUDI GOVINDAMMA	BADVLPJ2306280003	CHINTHAPALLI ADILAKSHMI
VEMPAPJ2307180007	SHEK SABBIR	VEMPAPJ2306280008	HANUVANTHA REDDY KOTTE
CUDP2PJ2307170004	BANKA THIRUPATHI	VEMPAPJ2306280012	SHAMEER SHAIK
PRMLAPJ2307170005	MANOHAR YARAMALA	CUDP2PJ2306270004	SANAPUREDDY RAMESH REDDY
BADVLPJ2307140004	JINKA RAMANAIAH	CUDP2PJ2306270005	RAMESH REDDY
PLVDLPJ2307140004	SHAIK PAGIDIPALLI FARUK V	CUDP2PJ2306270006	NAGARAJU SUNKARA
KZPETPJ2304140001	BHUTHAIAH BUSAGANI	BADVLPJ2303280001	MURTHOTI RAJASEKHAR
VEMPAPJ2307130001	CHAND BASHA	JMLMDPJ2306260007	PRABHAKAR MEDIGA
VEMPAPJ2307130002	CHAND BASHA	VEMPAPJ2303280003	BABU LODI
PRDTRPJ2307120003	GOLLAPUDI GOVINDAMMA	VEMPAPJ2306190007	JAGADISWAR SALADI
PRMLAPJ2307110007	NOOR JAHAN B	VEMPAPJ2306170001	JAGADISWAR SALADI
VEMPAPJ2307100014	GANESH BANDALAKUNTA	VEMPAPJ2302150004	JAGADISWAR SALADI

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. వేలం సమయం:11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎస్.శ్రీనివాసులును సంప్రదించవచ్చు. సమయాభావములో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 17.01.2024
స్థలం : తిరుపతి

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



చలో కమలాపురం విజయవంతం చేద్దాం





ప్రొద్దుటూరులో టీడీపీ కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ఎర్రగుంట్లలో మాట్లాడుతున్న పార్టీ పరిశీలకుడు రామక్రిష్ణ, పోరుమామిళ్లలో మాట్లాడుతున్న పరిశీలకుడు ప్రభాకర్

● టీడీపీ పిలుస్తోంది రా.. కదలిరాను జయప్రదం చేయాలని కార్యకర్తలకు నాయకుల పిలుపు

ప్రొద్దుటూరు ,జనవరి 17 : జగన్ అరాచకపాలకు చరమగీతం పాడేందుకు, ఈ రాష్ట్ర ప్రజలను కాపాడేందుకు టీడీపీ కంకణం కట్టుకుందని అందులో భాగంగా ప్రజాచైతన్యం పెంపొందించి వైసీపీని గద్దె దించేందుకు రా కదలిరా అంటూ టీడీపీ పిలుపిస్తుందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అభ్యాస్ కాలేజీలో టీడీపీ కార్యకర్తలతో ఆయన ఈ నెల 19న కమలాపురంలో నిర్వహించే సభను జయప్రదం చేసేందుకు సమావేశం ఏర్పాటుచేశారు. ఆమేరకు ప్రొద్దుటూరునుంచి వందలాది బస్సులు, కార్లు, మోటారు సైకిళ్ళలో టీడీపీ కార్యకర్తలు కమలాపురం వెళ్లాలన్నారు. సమావేశంలో నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆసం రఘురామిరెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గురివిరెడ్డి, మాజీసర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు హాజరయ్యారు.

ఎర్రగుంట్ల..: రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని టీడీపీ జమ్మలమడుగ పరిశీలకుడు రామక్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం ఎర్రగుంట్ల టీడీపీ కార్యాలయంలో మండల పరిశీలకుడు ఆదెన్న, మండల ఇన్‌చార్జి చదిపిరాళ్ల జయరామిరెడ్డి, రూరల్ ఇన్‌చార్జి ఎం.మోహన్‌రెడ్డి, టౌన్ ఇన్‌చార్జి ఎస్.సంజీవరెడ్డి తదితరులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తున్నారన్నారు. రాబోయే టీడీపీ ప్రభుత్వానికి స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కమలాపురం సభకు ఇక్కడి నుంచి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు చాంద్‌బాషా, రమేష్‌నాయుడు, కొండారెడ్డి, సుంకరనాగేశ్వరరావు, జంగంరెడ్డి, రమేష్‌రెడ్డి, బియ్యం బాషా, షరీఫ్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: కమలాపురంలో చంద్రబాబు ఈ నెల 19 న నిర్వహించే బహిరంగసభను జయప్రదం చేయాలని యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి, టీడీపీ అబ్జర్వర్ కే.ప్రభాకర్ అన్నారు. బుధవారం పోరుమామిళ్లలోని టీడీపీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించి టీడీపీకి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు టీడీపీ ఇన్‌చార్జ్ బొజ్జ రోశన్న, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్, సర్పంచ్ యనమల సుధాకర్, గుర్విరెడ్డి, కొండా రామక్రిష్ణరెడ్డి, ఇమాంహుసేన్, సునీల్, మార్కెట్ యార్డు మాజీ వైస్‌చైర్మన్ ఎస్ఎం బాషా, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, సీతాబాలాజీ, పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, బండి ఓబులేస్, ఎస్ఎంబాషా తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం..: చంద్రబాబు 19వతేదీ కమలాపురం నియోజకవర్గంలో బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగిందని సభను మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కర్నూలు జిల్లా టీడీపీ పరిశీలకుడు జేమ్స్ పిలుపునిచ్చారు. బుధవారం బి.మఠంలోని టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, లాయర్ పట్టాభి, ఐటీడీపీ మండల అధ్యక్షుడు భాస్కర్, నారాయణ, జయరాంనాయుడు, రమణారెడ్డి, వీరయ్య, శివ, గంగయ్య, సురేంద్ర, వెంగల్‌రెడ్డి, లెక్కల రమణారెడ్డి పాల్గొన్నారు.

ముద్దనూరు..: ఈనెల 19 వ తేదీన కమలాపురంలో నిర్వహించే చంద్రబాబు సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు రంగారెడ్డి, ఖాదర్‌ఖాన్, అబ్దుల్‌ఖాదర్, కేశవరెడ్డి, జగదీశ్వరరెడ్డి, శేఖర్‌నాయుడు, రాజారెడ్డి, పవన్‌కుమార్,రామసుబ్బారెడ్డి,రాజశేఖర్‌యాదవ్,వెంకటాద్రి,పురుషోత్తం టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



బ్రహ్మంగారిమఠంలో మాట్లాడుతున్న పరిశీలకుడు జేమ్స్



ముద్దనూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

పలు కుటుంబాలు టీడీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో టీడీపీ నాయకులు లింగారెడ్డి, సీఎం సురేశ్‌నాయుడు, భూపేశ్‌రెడ్డి తదితరులు

జమ్మలమడుగు, జనవరి 17: జమ్మలమడుగు మున్సిపాలిటీలోని దిగువపట్నం కాలనీలో టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డిని ఆహ్వానించి 45 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ముందుగా దేవగుడి భూపేశ్‌రెడ్డి, టీడీపీ నాయకుడు సీఎం సురేష్‌నాయుడు, కడప టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, పార్టీ పరిశీలకుడు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణ రెడ్డి, శివనాథరెడ్డి, భారీస్థాయిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ముద్దనూరు రోడ్డులోని నీళ్ల ట్యాంకు వద్ద దిగువ పట్నం కాలనీకి చెందిన బిర్రు సంతోష్ తదితరులు టీడీపీ నాయకులను క్రేన్ సహాయంతో గజమాలతో సత్కరించారు. అక్కడి నుంచి దిగువ పట్నం కాలనీ రోడ్డులో తరలి వెళ్లి పార్టీలోకి 45 కుటుంబాలను భూపేశ్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో బిర్రు సంతోష్, మోహన్, పేతూరు, పురుషోత్తం, శ్రీనివాసులు, సత్యం, కనకయ్య, లక్షుమయ్య, మోహన్, చెన్నయ్య, పురుషోత్తం, పుల్లయ్య, చెన్నయ్య, జయపాల్, మధు, చంద్రనాయక్, చంద్రమోహన్, రవివర్మ, క్రిష్టఫర్, దేవి, సునీత, భారతి, బుజ్జి, వసుంధర, మేరీ, కల్పన, మరియమ్మ, బాలమ్మ, స్వలత, రమణమ్మ, శాంతమ్మ, పద్మావతి, సత్యవతి, తదితర కుటుంబాలవారు చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవగుడి యూత్ నాగేశ్వరరెడ్డి, గోనా పురుషోత్తమరెడ్డి, జంబాపురం రమణారెడ్డి, నవనీశ్వరరెడ్డి, ఐ మురళి, పొన్నతోట శ్రీను, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'తెలుగుదేశం జెండా ఎగురవేద్దాం'

పెద్దముడియం, జనవరి 17 : సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేద్దామని ఇన్‌ఛార్జ్ భూపేశ్‌రెడ్డి పార్టీ శ్రేణులతో అన్నారు. మండల పరిధిలోని పాలూరు గ్రామంలో భూపేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో 60 కుటుంబాలు బుధవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. అనంతరం గ్రామంలో భవిష్యత్తు బాబు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి, బాలసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, రామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుధీర్‌రెడ్డి, బ్రహ్మయ్య, సుధాకర్, శ్రీను, నాగార్జునరెడ్డి, పి.భాస్కర్‌రెడ్డి, రాంపుల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీపై ప్రచారం

పోరుమామిళ్ల, జనవరి 17 : చంద్రబాబు టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలపై బద్వేలు టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జరోశన్న సతీమణి అరుణ రాజీ ప్రచారం నిర్వహించారు. బుధవారం సాయంత్రం మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలో ఎస్సీకాలనీలో టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హబీబున్నీసా పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram finance ltd 1 Town branch Vijayawada issues the following notice to the general public. My client intend to grant loan to **Kommineni Keshava** S/o K.Chenna Krishna residing at DNo20-1125 3rd Line Gouri Shankar Nagar Maruthi Street Sai balaji nilayam vijayawada town Krishna dist Date 01.05.2023 Settilment Deed Kommineni Pichhamma W/o K.Chenna Krishna Given Gift Deed Document No: 1532/2023 Mydukuru Sro by mortgage As such if anyone has any claims, objections charges or mortgages sale agreements , court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the regards.

SCHEDULE OF THE PROPERTIES: Kadapa dt, Mydukuru Sub dt of Mydukuru Muncipality Mydukuru Village Field Ward No:9th Near Rajeev Nagar, K C Canal Near Dno:9/134-10 Vacancite Situated In Sy No 1856/A1 Up Ac 0.65 Cents Up an Extent of Ac 0.04 or 193.6Sq Yard **BOUNDARIES :-** EAST :Site Of Ramisetty Ramanna, WEST: Site Of Dasareddy Gari Subbarayudu, NORTH :Land of Kambaiah,SOUTH:13Links Width Road

G. PARAMESWARA KUMAR
ADVOCATE, PRODDATUR

సకాలంలో అప్పులు చెల్లించాలి

బ్రహ్మంగారిమఠం, జనవరి 17 : రైతులు తీసుకున్న వ్యవసాయ అప్పులను సకాలంలో చెల్లించి సొసైటీ, బ్యాంకుల ద్వారా తిరిగి రుణాలు పొందాలని ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి తెలిపారు. బుధవారం బ్రహ్మంగారిమఠం సోమిరెడ్డిపల్లె ప్రాథమిక వ్యవసాయ పరపతి సొసైటీ బిల్డింగును ప్రారంభించారు.ప్రారంభానికిముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, జడ్పీటీసీ ముత్యాల రామగోవిందురెడ్డి, సొసైటీ చైర్మన్ నేలటూరు సుబ్బారెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి

బద్వేలు టౌన్, జనవరి 17 : ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రవిశంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు రావలసిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,జౌరం క్యా పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 25.01.2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం.42-107-7 & 8 ,1వ అంతస్తు ఓబుల్ రెడ్డి కాంప్లెక్స్, ఎన్.జి.ఓ కాలనీ, జయనగర్ కాలనీ కడప-516002

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
KDPA4PJ2307220003	GADDAM JEEVITHA	PRMLAPJ2304100002	GURAPPADU ANKALA
KDPA4PJ2307220004	GADDAM JEEVITHA	PRDTRPJ2307070002	YETHAPU ADI LAKSHMI DEVI
PRMLAPJ2307220003	KASAIAH THONDAM	JMLMDPJ2307060004	OBULESU AVULA
VEMPAPJ2307220003	BABA HUSSAIN BASHA SHAIK	KDPA4PJ2307060004	AMMAVARAM SWETHA
PRDTRPJ2307210001	RAJASAGAR RAMESWARAM	CUDP2PJ2307050001	OBULA REDDY
JMLMDPJ2307200003	E GURU PRASAD	VEMPAPJ2307050003	JAYAKRISHNA MELANGI
PRDTRPJ2307200001	GOLLAPUDI GOVINDAMMA	VEMPAPJ2307050004	Pakeer Basha Peerlasyyad
PRMLAPJ2307200006	NARESH BATTALA	VEMPAPJ2307040009	VEMAIAH THIRUMALASETTY
PRDTRPJ2307190001	AYYAPPU GURU VENKATA SURESH	PRDTRPJ2307030002	CHAKALI NARESH
		PRDTRPJ2307010001	ACHUKATLA ANWAR BASHA
VEMPAPJ2307190003	BABAJI SHAIK	VEMPAPJ2306300013	SHAMEER SHAIK
VEMPAPJ2307190004	DERANGULA ANJANA DEVI	BADVLPJ2306280003	CHINTHAPALLI ADILAKSHMI
PRDTRPJ2307180001	GOLLAPUDI GOVINDAMMA	VEMPAPJ2306280008	HANUMANTHA REDDY KOTTE
VEMPAPJ2307180007	SHEK SABBIR	VEMPAPJ2306280012	SHAMEER SHAIK
CUDP2PJ2307170004	BANKA THIRUPATHI	CUDP2PJ2306270004	SANAPUREDDY RAMESH REDDY
PRMLAPJ2307170005	MANOHAR YARAMALA		
BADVLPJ2307140004	JINKA RAMANAIAH	CUDP2PJ2306270005	RAMESH REDDY
PLVDLPJ2307140004	SHAIK PAGIDIPALLI FARUK V	CUDP2PJ2306270006	NAGARAJU SUNKARA
KZPETPJ2304140001	BHUTHAIAH BUSAGANI	BADVLPJ2303280001	MURTHOTI RAJASEKHAR
VEMPAPJ2307130001	CHAND BASHA	JMLMDPJ2306260007	PRABHAKAR MEDIGA
VEMPAPJ2307130002	CHAND BASHA	VEMPAPJ2303280003	BABU LODI
PRDTRPJ2307120003	GOLLAPUDI GOVINDAMMA	VEMPAPJ2306190007	JAGADISWAR SALADI
PRMLAPJ2307110007	NOOR JAHAN B	VEMPAPJ2306170001	JAGADISWAR SALADI
VEMPAPJ2307100014	GANESH BANDALAKUNTA	VEMPAPJ2302150004	JAGADISWAR SALADI

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎస్.శ్రీనివాసులును సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానియెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 17.01.2024
స్థలం : తిరుపతి

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సామాజిక బాధ్యతను తెలిపేదే ఎన్ఎస్ఎస్ : డీన్

లింగాల, జనవరి 17: సామాజిక బాధ్యతను తెలుసుకునేందుకు జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) దోహదపడుతుందని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ విద్యార్థులకు తెలియజేశారు. ఇప్పట్ల సచివాలయంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో డీన్ మాట్లాడుతూ కళాశాల దత్తత తీసుకున్న గ్రామంలో ప్రజలతో మమేకం కావాలన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర వాటిపై సమస్యలు తెలుసుకోవాలన్నారు. గ్రామంలో 23వ తేదీ వర కు ప్రత్యేక శిబిరం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచు అంకాళమ్మ, సుధీర్, ఎన్ఎస్ఎస్ అధికారి నజ్మా, అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, కుమారి పావన దీప్తి, డాక్టర్ రాజశేఖర్, ఎన్.వి.సుబ్బారెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'షర్మిల సారథ్యంలో కాంగ్రెస్ బలోపేతం'

చెన్నూరు, జనవరి 17: రాష్ట్రంలో వైఎస్ షర్మిల పీసీసీ పగ్గాలు చేపట్టడంతో కాంగ్రెస్ మరింత బలోపేతం కానుంద ని కమలాపురం నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఇన్‌చార్జ్ పొట్టిపాటి చంద్రశేఖ ర్‌రెడ్డి అన్నారు. బుధవారం చెన్నూ రులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ కాసింత వెనకబడినా ప్రజల్లో ఇప్పటికీ కాంగ్రెస్‌పై ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఇటీవల పార్టీని మరిం త ముందుకు తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు అగ్రనాయ కత్వం అన్వేషించగా అందులో దివంగ త సీఎం వైఎస్ తనయ షర్మిల సరైన నాయకురాలని ఆమెకు బాధ్యతలు అప్పగించడం హర్షణీయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు యువ తేజం కావాలని వారికి సీనియర్ నేతల ఆలోచనలు, సహాయ సహకారాలు ముఖ్యమన్నారు. ఇవి రెండూ షర్మిలలో పుష్కలంగా ఉన్నాయని అందుకే కాంగ్రెస్ రాష్ట్రంలో బలోపేతమై రాబోయే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు, స్థానాలు సాధించే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పరీక్ష కేంద్రానికి గ్రీన్‌సిగ్నల్

చక్రాయపేట, జనవరి 17: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో టెన్త్ పరీక్షలు నిర్వహించేందుకు విద్యాశాఖ డిప్యూటీ డీఈఓ కృష్ణప్ప గ్రీన్ సిగ్నల్ తెలిపారు. పాఠశాలలో వసతులు, ప్రహరీ, గదులపై పూర్తి సమాచారం ఇవ్వాలని ఎంఈఓ రామచంద్రా రెడ్డిని ఆదేశించినట్లు తెలిసింది. ఈనెల 12వ తేదీన ఆంధ్రజ్యోతి లో పరీక్ష కేంద్రానికి నోచుకోని మండల కేంద్రం పాఠశాల అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు సెంట ర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎంతోమంది పేదవారు దూరప్రాంతాల నుంచి 20కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉం డగా చక్రాయపేటలో పరీక్షలు నిర్వహిస్తే సమస్య ఉండదని ఆంధ్రజ్యోతిలో వార్త ప్రచురితమైంది.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

జమ్మలమడుగు, జనవరి 17: ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని రాష్ట్ర హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రమౌళి పిలుపునిచ్చారు. బుధవారం జమ్మలమడుగు విజ్ఞాన్ స్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 19వ తేదీ స్వరాజ్ మైదానం విజయవాడలో జరిగే అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు ఉప్పలపాటి యోబు, బీసీ నాయకులు ఎం.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

లూయీ బ్రెయిలీ విగ్రహం ఏర్పాటు చేయాలి

పులివెందుల రూరల్, జనవరి 17: ప్రత్యేక లిపి ద్వారా కంటిచూపును అం దించిన స్ఫూర్తి ప్రదాత లూయీ బ్రెయిలీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఏపీ దివ్యాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి కోరారు. మున్సిప ల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన ఆయన మాట్లాడుతూ పులివెందులలో రోడ్ల విస్తరణ కార్యక్రమాలు, కొత్త సర్కిల్లు ఏర్పాటులో భాగంగా ఏదైన కూడలిలో లూయీ బ్రెయిలీ విగ్ర హం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బ్రెయిలీ విగ్రహం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు రఘునాథరెడ్డి తెలిపారు. నెట్‌వర్క్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సంయుక్త కార్యదర్శి సునీల్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీదేవి

అనంతపురం టౌన్, జనవరి 17: అనంత వైద్య కళా శాల వైద్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి పులివెం దుల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఇక్కడి ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ ఉద్యోగ విరమణ పొందగా ఏడు నెలలు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గా పనిచేశారు. ప్రస్తుతం డాక్టర్ శ్రీదేవిని పులి వెందుల మెడికల్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా నియమి స్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో బుధవారం ఆమెను అనంత వైద్య కళాశాలలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యాల రావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, షారోన్ సోనియా, కళాశాల వైద్యులు శ్యాంప్రసాద్, శంషాద్ బేగం, సంధ్య, సుచిత్రశౌరి, సరళ, దుర్గ, శంకర్, మధు సూదన్, వాల్మీకి శ్రీనివాస్, నిహారిక, సుమాస్ చంద్రబోస్, సుచన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పరదేశీనాయుడు పాల్గొన్నారు.

ఐటీడీపీ మండల అధ్యక్షుడిగా భాస్కర్‌రెడ్డి

బ్రహ్మంగారిమఠం, జనవరి 17 : బి.మఠం టీడీపీ ఐటీడీపీ మండల అధ్యక్షుడిగా గొడ్లవీడు గ్రామానికి చెందిన బసిరెడ్డి భాస్కర్‌రెడ్డిని మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ నియమించినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బసిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గంలో టీడీపీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

చంద్రబాబును ఆశీర్వదించండి



కవలకుంట్లలో టీడీపీ మేనిఫెస్టోను వివరిస్తున్న బొజ్జ రోశన్న

పోరుమామిళ్ల, జనవరి 17 :వైసీపీ సైకో పాలనకు స్వస్తి పలికి చంద్రబాబుకు స్వాగతం పలకాలని బద్వేలు టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జ రోశన్న అన్నారు. బుధవారం పోరుమామిళ్ల మండలంలోని కవలకుంట్లలో టీడీపీ నాయకులు , కార్యకర్తలతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీకి సంబంధించి కరపత్రాలు పంచుతూ ఎన్నికల మేనిఫెస్టో ఆరు పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయభాస్కర్, సంచర్ల మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గోపవరం, జనవరి 17 : బద్వేలు, గోపవరం, అట్లూరు మండల పరిధిలో 18వతేదీన 132 కేవీ బద్వేలు సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బద్వేలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం.కుళాయప్ప, బద్వేలు రూరల్ ఏడీ చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5 వరకు అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు అంతరాయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరారు.

ప్రొద్దుటూరు టూటౌన్ ఎస్ఐగా రామకృష్ణ



ప్రొద్దుటూరు ,జనవరి 17 : ప్రొద్దుటూరు టూటౌన్ ఎస్ఐగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న రెడ్డిసురేష్‌బాబు మైలవరం కుబదిలీ కావడంతో అతని స్థానంలో కడప తాలుకా పోలీసు స్టేషన్లో పనిచేస్తున్న బి రామకృష్ణ ప్రొద్దుటూరు టూ టౌన్ కు బదిలీ పై వచ్చారు.

ముద్దనూరు ఎస్ఐగా మైనుద్దీన్



ముద్దనూరు జనవరి17:ముద్దనూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా మైనుద్దీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన చాపాడు మండలం నుంచి బదిలీ ఇక్కడకు వచ్చారు. ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన ఎస్ఐ చంద్రమోహన్ కడప తాలూకా స్టేషన్‌కు బదిలీఅయ్యారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

బద్వేలు రూరల్, జనవరి 17 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటీసులకు సంజాయిషీ తీసుకోవాలంటూ బుధవారం స్థానిక సీడీపీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసన చేపట్టారు. నోటీసులకు ప్రతి అంగన్వాడీ టీచర్, వర్కరు అందరూ సంజాయిషీ లేఖను స్థానిక సీడీపీవో శ్రీదేవికి అందించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల...: 37రోజులే కాదు.. 365 రోజులైనా సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీ కార్యకర్తలు అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలనికోరుతూ పోరుమామిళ్ల తహసీల్దారు కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం 37వ రోజు చేరింది. అంగన్వాడీలకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చింది. అంగన్వాడీలు జవాబుదారితనంగా సీడీపీవో కార్యాలయంవరకు ర్యాలీగా వెళ్లి సమాధానంగా నోటీసులు ఇచ్చారు.కార్యక్రమంలో సీఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ పాల్గొన్నారు.

జమ్మలమడుగు, జనవరి 17: జమ్మలమడుగులో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న సమ్మెలో భాగంగా బుధవారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం ఉధృతంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ,సీఐటీయూ నాయకుల అంగన్వాడీలు పాల్గొన్నారు.

మైదుకూరు..: తమ సమస్యలు పరిష్కరించాలంటూ 37 రోజులు సమ్మె చేస్తుంటే జగన్‌రెడ్డి కళ్ళున్నా చూడలేని పరిస్థితి. కాగా అంగన్వాడీ కార్యకర్తలు మైదుకూరులో బుధవారం కళ్ళు, చెవులు, నోరు మూసుకొని వినూత్న నిరసన చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల..: అంగన్వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 37వ రోజుకు చేరుకుంది. ఎర్రగుంట్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

చాపాడు..: తహసీల్దారు కార్యాలయం ఎదురుగా బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ధర్నా కొనసాగిస్తామన్నారు.

ప్రొద్దుటూరు..: అంగన్‌వాడీ సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం నోటీసులు ఇవ్వడంపై అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్‌నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక శివాలయం సర్కిల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు వంటా వార్పుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుల కొవ్వూరు బాలచంద్రారెడ్డి అంగన్‌వాడీలకు మద్దతుగా వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శిసత్యనారాయణ ఆచారి, యూనియన్‌నేతలు పాల్గొన్నారు.





పోరుమామిళ్లలో ర్యాలీ చేస్తున్న అంగన్వాడీలు, జమ్మలమడుగు, చాపాడులో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

